క్లుప్తంగా

మార్చురీ భవనం ప్రారంభం



మార్చురీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ బెల్లాన

చీపురుపల్లిరూరల్: స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) సీఆర్పీ నిధులు సుమారు రూ.45 లక్షలతో నిర్మించిన మార్చురీ భవనాన్ని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పార్టీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, ఎంపీటీసీ గెరిడి రామదాసు, వార్డు మెంబర్ మీసాల రామునాయుడు, ఐఓసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పక్కాగా ఉండాలి



బొండపల్లి సచివాలయం-1లో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: గ్రామ సచివాలయాల్లో ప్రతీ విభాగానికి సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని ఎంపీడీఓ ఎస్.హరిహరరావు అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం -1, 2ను మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించి, స్పందనలో ప్రజల నుంచి అందిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని సిబ్బందిని ఆరా తీశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట బొండపల్లి సచివాలయం-1 కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

బాలల హక్కులపై అవగాహన అవసరం



చిల్డ్రన్ వాయిస్ న్యూస్ లెటర్‌ను ఆవిష్కరిస్తున్న జైహింద్‌కుమార్

గంట్యాడ: విద్యార్థులు బాలలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్ అన్నారు.రామవరం ఉన్నత పాఠశాలకు చెందిన 'కల్పనా చావ్లా మానవ హక్కుల క్లబ్' విద్యార్థులు తయారు చేసిన చిల్డ్రన్ వాయిస్ న్యూస్ లెటర్‌ను రామవరంలోని తన నివాసంలో జైహింద్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రచారం చేయాలని విద్యార్థులకు సూచించారు. పౌరసంస్థ ప్రతినిధి కాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత డ్రైవర్‌కు సన్మానం



ఏ.కె.రావును సన్మానిస్తున్న డీఎం రమేష్ తదితరులు

శృంగవరపుకోట: స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన ఏ.కె.రావును డిపోమేనేజర్ కె.రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం సన్మానించారు. డీఎం మాట్లాడుతూ 34 ఏళ్ల పాటు ఏ.కె.రావు డ్రైవర్‌గా ప్రయాణికులకు నమ్మకమైన, సురక్షిత సేవలు అందించారని కొనియాడారు. డిపో సూపరింటెండెంట్ ఆనందరావు, గ్యారేజీ, సెక్యూరిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి



మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న నాయకులు

చీపురుపల్లిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతీ కుటుంబానికి మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని విజయరాంపురంలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, పార్టీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ తదితరులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందించిన పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందించామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పనస అప్పారావు, నాయకులు కొమ్ము చిరంజీవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ కాంతులు

- దత్తిరాజేరు సచివాలయం పరిధిలో రూ.3.34 కోట్లతో అభివృద్ధి పనులు
- సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం
- నాడు-నేడులో భాగంగా పాఠశాలల ఆధునికీకరణ
- పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) విధానంలో అందించిన మొత్తం రూ.9.22 కోట్లు
- నాన్ డీబీటీ విధానంలో ఖర్చు చేసిన మొత్తం రూ.1,66,66,197



దత్తిరాజేరు గ్రామసచివాలయం



దత్తిరాజేరు రైతుభరోసా కేంద్రం



దత్తిరాజేరు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. గ్రామాల్లో, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయి. మండల కేంద్రం దత్తిరాజేరు సచివాలయం పరిధిలోని దత్తిరాజేరు, చుక్కపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీసీ రోడ్లు, కాలువలు, బీటీరోడ్డు నిర్మాణం, నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఆధునికీకరణ పనులకు రూ.3.34 కోట్లు ఖర్చు చేశారు. ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి దారులకు ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) విధానంలో నేరుగా వారి ఖాతాల్లో రూ.9.22 కోట్లు జమచేశారు. అలాగే నాన్ డీబీటీ విధానంలో రూ.1.66 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాడు-నేడులో భాగంగా రూ.60 లక్షలతో నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేశారు. విశాలమైన వంట గది, భోజనశాల ఏర్పాటు చేశారు. విద్యార్థుల కోసం బెంచీలు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. అలాగే ఉన్నత పాఠశాలలో నాబార్డ్ నిధులు రూ.1.18 కోట్లతో అదనపు భవనాలు నిర్మించారు. అలాగే మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రధాన వీధిలో రూ.16 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించారు. కోమటిపల్లి- గర్భాం ప్రధాన రహదారి నుంచి మండల కేంద్రానికి కిలో మీటరు మేర తారురోడ్డును రూ.80 లక్షలతో పునరుద్ధరించారు. దత్తిరాజేరులో రూ.40 లక్షలతో సచివాలయం, రూ.20 లక్షలతో రైతుభరోసా కేంద్రం నిర్మించారు.

నాన్‌డీబీటీ విధానంలో...

దత్తిరాజేరు సచివాలయం పరిధిలో పరోక్ష విధానంలో(నాన్‌డీబీటీ) వివిధ పథకాల ద్వారా ప్రజలు రూ.1,66,66,197 లబ్ధిపొందా రు. ఇళ్ల స్థలాలు లేని 45 మందికి స్థలం ఇచ్చేందుకు భూసేకరణకు రూ.1,10,70,000 ఖర్చు చేశారు. విద్యార్థులకు విద్యాకానుక(బ్యాగులు, పుస్తకాలు, యూనిఫాం,బ వాట్లు తదితర సామగ్రి) కోసం ప్రభుత్వం రూ.8,87,750 వెచ్చించింది. రూ.2,37,996తో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు సమకూర్చారు. 75 మందికి జగనన్న తోడు రుణాల కింద రూ. 13,77,806 అందించారు. జగన న్న గోరుముద్ద పథకం కోసం రూ.12.38.375, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కోసం రూ.18,54,270 ఖర్చు చేశారు.

దత్తిరాజేరు సచివాలయం పరిధిలో పథకాల రూపంలో ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) ఇలా..

పథకం	లబ్ధిదారులు	నగదు
వైఎస్సార్ పింఛన్ కానుక	328	రూ.4,00,15,750
జగనన్న అమ్మ ఒడి	153	రూ.86,64,565
వైఎస్సార్ చేయూత	166	రూ.77,06,250
వైఎస్సార్ ఆసరా	383	రూ.70,95,647
వైఎస్సార్ రైతుభరోసా	288	రూ.1,32,77,500
కాపు నేస్తం	4	రూ.1,95,000
ఉచిత పంటల బీమా	142	రూ.5,64,207
జగన్న విద్యాదీవెన	139	రూ.32,59,670
జగనన్న వసతి దీవెన	114	రూ.15,40,711
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	5	రూ.1,05,000
వైఎస్సార్ బీమా	2	రూ.2,30,000
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	2	రూ.6,000
వైఎస్సార్ వాహన మిత్ర	16	రూ.3,90,000
సున్నావడ్డీ పంట రుణాలు	95	రూ.2,96,272
జగన్న చేదోడు	26	రూ.3,20,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	93	రూ.27,86,355
వైఎస్సార్ కల్యాణమస్తు	2	రూ.1,70,000
హౌసింగ్	39	రూ.51,78,092
జగనన్న తోడు(వడ్డీరాయితీ)	48	రూ.27, 372
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	60	రూ.4,09,700



దత్తిరాజేరు ఉన్నత పాఠశాలలో రూ.1.18 కోట్లతో నిర్మించిన అదనపు భవనాల సముదాయం



కోమటిపల్లి- గర్భాం రోడ్డు నుంచి దత్తిరాజేరుకు పునరుద్ధరించిన బీటీరోడ్డు



దత్తిరాజేరు మెయిన్ వీధిలో వేసిన సీసీ రోడ్డు



దత్తిరాజేరు ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ కాలువ

పథకాలు ఇంటివద్దకే అందుతున్నాయి



ఎవరి సిఫార్సులు, మధ్యవర్తిత్వం లేకుండానే పథకాలు ఇంటివద్దకే అందుతున్నాయి.ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారు. గతేడాది డిసెంబర్ నెల వరకు పింఛన్ రూ.2,750 అందేది. జనవరి నుంచి రూ.3 వేలు ఇస్తున్నారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18.750 చొప్పున మూడేళ్లు రూ.56,250 అందింది. నాలుగో విడత త్వరలో జమచేస్తామని అధికారులు చెబుతున్నారు.

– పతివాడ చిన్నమ్మి, దత్తిరాజేరు

సొంతింటి కల సాకారం



వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారాయి. మాకు ఇంటి నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు అందించారు. సొంటికల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సాకారమయ్యింది. గ్రామంలో స్కూళ్లు బాగుపడ్డాయి. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యాయి సీసీ రోడ్లు, కాలువలు నిర్మించారు.

– బంది రామ్మూర్తి, దత్తిరాజేరు

పాఠశాలలో భోజనశాల ప్రారంభం



డైనింగ్ హాల్ ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కోనూరు ఉన్నత పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన ఆర్‌ఈసీఎస్ విశ్రాంత ఏడీఈ గణపతిరాజు సూర్యనారాయణవర్మ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వినీత్‌వర్మ రూ.5 లక్షల వ్యయంతో విద్యార్థుల కోసం భోజనశాల(డైనింగ్ హాల్) నిర్మించారు.ఈడైనింగ్ హాల్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మంగళవారం ప్రారంభిం చారు. వినీత్‌వర్మను జెడ్పీ చైర్మన్, ఎంపీ అభినందించారు. వైస్ ఎంపీపీ రామకృష్ణరాజు,స్థానిక సర్పంచ్ బూడి శ్రీరాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరా వు, అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మీసాల అక్కునాయుడు, గడి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోమాంసం విక్రయించే వారిపై కేసులు పెట్టాలి



తహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రామకృష్ణ

గంట్యాడ: గోమాంసం విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఏపీ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు లోగిశ రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.నీలకంటేశ్వరరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ రాములమ్మకు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో గోమాంసాన్ని విక్రయిస్తున్నప్పటికీ, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గోమాంసం విక్రయించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేదారిశెట్టి సత్యనారాయణ, గోసంరక్షణ సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పాడ పైడితల్లి, సభ్యులు ఎద్దు మనోహర్, నడిపేన సత్యవతి, గార పవన్‌కుమార్, సిమ్మల అప్పలరాజు, బుసిరి నారాయణరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేద్దాం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ అప్పల నాయుడు, అధికారులు

గుర్ల: బాల్యవివాహాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయు డు అన్నారు. స్థానిక మండల పరిష త్ కార్యాలయంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శకుంతల ఆధ్వర్యంలో బాల్య వివాహల నిర్మూలన- బాలలకు అందుబాటులో న్యాయం అనే అంశాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ శకుంతల మట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, ఆడపిల్లలకు చిన్న వయస్సులో పెళ్లి చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బాల్య వివాహాలతో అనర్థా లు, బాలల హక్కులపై గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందని అన్నారు. అనంతరం సంబంధిత వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, తహసీల్దార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



ఎంపీపీ జ్ఞానదీపికను సన్మానిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

గజపతినగరం రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌జీఓ కార్యాల య ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ నాగరికత ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బాల్యవివాహాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్ట డంలో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని చెప్పారు. నేడు మహిళలు ఉద్యోగాలు, రాజకీయాల్లో పురుషులతో సమానంగా నిలుస్తున్నారన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి మాట్లాడుతూ శుభ్రత, పరిశుభ్రతతో పాటు, బ్యాడ్‌టచ్, గుడ్ టచ్‌ల పై కిశోర బాలికలకు, మహిళలకు దిశ చట్టం , యాప్‌పై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం ఎంపీపీ జ్ఞానదీపిక, పీడీ శాంతకుమారిని ఐసీడీఎస్ పీఓ నాగమణి, సూపర్‌వైజర్లు రమాదేవి, హైమావతి, పురిటిపెంట సర్పంచ్ రాములమ్మ, అంగన్ వాడీ సిబ్బంది సన్మానించారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పరిశీలన



షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ రాజుకుమార్

కొత్తవలస: మండల కేంద్రంలోని సంత సమీపంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను జిల్లా పరిషత్ సీఈఓ కె.రాజ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. రూ.78 లక్షలతో 14 షాపులు నిర్మిస్తున్నామని, 90శాతం పనులు పూర్తయ్యాయని పంచాయతీరాజ్ డీఈ సీహెచ్.స్వామినాయుడు జెడ్పీ సీఈఓకు వివరించారు. జెడ్పీ సీఈఓ మాట్లాడుతూ పది రోజుల్లో పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.అలాగే సమీపంలోని శిథిలావస్థకు చేరుకున్న జిల్లా పరిషత్‌కు చెందిన కల్యాణ మండపాన్ని తొలగించి, దాని స్థానంలో మరో 8 షాపులు నిర్మించాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాల యాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎస్.రమణయ్య, ఈఓపీఆర్డీ కె.ధర్మారావు తదితరులు ఉన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రకుమారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరస య్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

సంక్షిప్తంగా...

నేడు బొద్దాం సచివాలయ భవనం ప్రారంభం

వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం సాయంత్రం ప్రారంభించనున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు మంగళవారం తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

చర్చలు సఫలం

గజపతినగరం: వేతనాల పెంచాలనే డిమాండ్‌తో గజపతినగరం,పురిటిపెంట పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సోమవారం సమ్మెకు దిగారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం పంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచ్‌ల సమక్షంలో కార్మికులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి తెలిపారు. కార్మికులకు ఇప్పటివరకు ఇస్తున్న వేతనం రూ.9 వేలును రూ.11వేలుకు పెంచేందుకు పంచాయతీల పాలకులు అంగీ కరించారని చెప్పారు. దీంతో కార్మికులు బుధవారం నుంచి యథావిధిగా విధుల్లో చేరేందుకు అంగీకరించారు. కార్మిక నాయకులు కనకరాజు, నాగేశ్వరరావు, కృష్ణ, గోవింద తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

చీపురుపల్లిరూరల్: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటుతో మంచి నాయకులను ఎన్నుకోవాలని నవభారత్ ఫౌండేషన్ అధ్యక్షుడు యు.హరి అన్నారు. మెట్టపల్లి గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువతకు ఓటు హక్కుపై మంగళ వారం అవగాహన కల్పించారు.

పల్స్‌పోలియో విజయవంతం

గజపతినగరం: మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని జిల్లా లెప్రసీ, క్షయనివారణ అధికారి కె.రాణి తెలిపారు. ఈనెల 3వ తేదీన పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిన చిన్నారుల ఇళ్లకు వెళ్లి సిబ్బంది పోలియో చుక్కలు వేస్తున్నారు. పురిటిపెంటలో మంగళ వారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా లెప్రసీ, క్షయ నివారణ అధికారి రాణి తనిఖీ చేశారు. ఇంతవరకు గజపతినగరం మండలంలో 99.80శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశామని వైద్య సిబ్బంది ఆమెకు చెప్పడంతో సిబ్బందిని అభినందించారు. డీఎస్‌ఓ ఎస్.సంధ్యా రాణి, తదితరులు ఆమె వెంట ఉన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న అమ్మ సేవా ఫౌండేషన్ సభ్యులు

దత్తిరాజేరు: మండలంలోని కొత్తవలస గ్రామంలో 25 మంది గిరిజన విద్యార్థులకు అమ్మ సేవా ఫౌండేషన్ సభ్యుడు ఎం.రాజు కుమార్తె పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అలాగే భోజనాలు అందజేశారు. అమ్మ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు దావారపు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం,పరిశుభ్రతపై అవగాహన తప్పనిసరి

బొండపల్లి: ప్రతీ మహిళకు ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన బాధ్య త గ్రామైక్య సంఘాల వీఓఏలపై ఉందని వీఓఏల సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వి.సరిత అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండలంలోని 31 గ్రామాల్లోని వీఓఏలకు మూడు రోజుల పాటు ఆరోగ్యం, పౌష్టికాహారం , పరిశుభ్రతపై నిర్వహించునున్న శిక్షణ తరగతులను మంగళవారం ఆమె ప్రారంభించారు. శిక్షణలో తెలుసుకున్న విషయాలను గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు చెప్పాలని సూచించారు. మాస్టర్ ట్రైనీ ఇందిర, ఎఫ్‌పీఓ వెంకటరమణ, వెలుగు ఏపీఎం కె.సులోచనాదేవి పాల్గొన్నారు.

ఎస్.కోటలో..

శృంగవరపుకోట: ఆహారం, పోషణ, ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై మండలంలోని వీఓఏలకు స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ ఎన్.ఆదియ్య మంగళవారం ప్రారంభించారు. మాస్టర్ ట్రైనీలు ఏ.వెంకటరమణ, ఎస్.అరుణ శిక్షణ ఇచ్చారు. మండల సమాఖ్య అధ్యక్షులు సీహెచ్.సత్యవతి, వెలుగు సిబ్బంది ఆర్.అనూరాధ, కె.ఎస్.మూర్తి, కె.అప్పలనాయుడు, వై.ఎర్రినాయుడు, జి.రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత



రిజిస్ట్రేషన్ పత్రాలతో లబ్ధిదారులు

బొండపల్లి: మండలంలోని గొట్లాం సచివాలయం పరిధిలోని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల స్థలాలు పొందిన వారికి రిజిస్ట్రేషన్ పత్రాలను వైస్ ఎంపీపీ మీసాల సరోజిని, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ మంగళవారం అందజేశారు. గొట్లాంతో పాటు జియ్యన్నవలస, రెడ్డిపేట,బారికిపేట గ్రామాల పరిధిలోని 214 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు మీసాల తులసీరాం, సర్పంచ్ మండా ఆదిలక్ష్మి, మాజీ ఎంపీటీసీ మండల రామునాయుడు, పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.